# తపస్వి - క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

శనివారం 29 ఆగస్టు 2026

A4 పేజీలు

వెల. : ₹6/-


## ఎనిమిదేళ్లకే చెస్‌లో ప్రపంచ స్థాయి సంచలనం..

### 9కి 9 గెలిచి కాంటినెంటల్ ఛాంపియన్‌గా సరయు!



పయసు ఎనిమిదేళ్లు.. చదుమతున్నది మూడో తరగతి.. కానీ చెస్ బోర్డుపై మాత్రవి ప్రపంచ స్థాయి ప్రత్యర్థులను ఓడిస్తూ దూసుకెళ్తోంది. అమెరికాలోని డల్లాస్‌లో నిపసిస్తున్న తెలుగు కుటుంబానికి చెందిన చిన్నారి సరయు తలపనేని అంతర్జాతీయ చెస్‌లో అరుదైన ఘనత సాధించింది. కొలంబియాలోని మెడెలిన్‌లో జరిగిన క్లాసికల్ చెస్ పాన్-అమెరికన్ పోటీల్లో తన విభాగంలో 9కి 9 పాయింట్లు సాధించి కాంటినెంటల్ ఛాంపియన్‌గా నిలిచింది.

## పరుగు పందెంలో ఆనంది సత్తా..

### రాష్ట్రస్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ఎంపిక



చిన్ననాటి నుంచి పరుగుపై ఉన్న ఆసక్తిని సాధనగా మార్చుకున్న కమాన్‌పూర్ యువతి నల్లవెల్లి ఆనంది రాష్ట్రస్థాయిలో సత్తా చాటంది. హనుమకొండలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ మీట్ సౌత జోన్ అట్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత ప్రదర్శన చేసి బంగారు పతకాలు సాధించింది. దీంతో సెప్టెంబర్‌లో పుదుచ్చేరిలో జరిగే సౌత జోన్ నేషనల్ మీట్‌కు ఎంపికైంది.

**తెలంగాణ ఉత్సర్జులు 200, 400 మీటర్లలో బంగారు పతకాలు**

హనుమకొండలోని జేఎన్ ఎస్ స్టేడియంలో నిర్వహించిన 12వ తెలంగాణ స్టేట్ మీట్ సౌత జోన్ అట్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-18 విభాగంలో ఆనంది పాల్గొంది. 200, 400 మీటర్ల పరుగు పందెం పోటీల్లో ప్రత్యర్థులను అధిగమించి అద్భుత ప్రతిభ కనబరిచి, రెండు విభాగాల్లోనూ గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్రస్థాయిలో తన సత్తాను చాటంది.

## చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద..

### గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ సొంతం



- ★ గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయ ప్లేయర్‌గా చరిత్ర
- ★ అమెరికాలో ఫాబియానో కారొనా పై 15-13 తో అద్భుత విజయం
- ★ రెండు లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కించుకున్న ప్రజ్ఞానంద

సెయింట్ లూయిస్: గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద. గ్రాండ్ చెస్ టూర్ టైటిల్ గెలుచుకున్న తొలి భారతీయ ప్లేయర్‌గా చరిత్ర సృష్టించాడు. అమెరికాలో జరిగిన గ్రాండ్ ఫినాల్‌లో ఫాబియానో కారొనాను అతడు ఓడించాడు. ఆరంభంలో వెనుకబడిన ప్రజ్ఞానంద ఆ తర్వాత పుంజుకున్నాడు. చివరకు 15-13 స్కోరుతో భారత ప్లేయర్ ఫాబియానోపై విజయం సాధించాడు.



జీసీటీ టైటిల్‌ను ప్రజ్ఞానంద గెలవడం ఇదే తొలిసారి. ఈ విక్టరీతో అతనికి రెండు లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది. చివరి రోజు ఆరు పాయింట్ల లోటు ఉన్న ప్రజ్ఞానంద, కారొనాతో జరిగిన రెండు ర్యాపిడ్ గేమ్స్‌లో విక్టరీ కొట్టాడు. ఇక ఆ తర్వాత బ్లిట్జ్ సెషన్‌లోనూ అద్భుత ప్రదర్శన ఇచ్చి 15-13తో టైటిల్ గెలుచుకున్నాడు.

## జీవీ నారాయణరావుకి నివాళులు



తెలుగు సినీ, రంగస్థల నటుడు, విఖ్యాత జీ.వి. నారాయణరావు మృతితో టాలీవుడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. హైదరాబాద్‌లోని మహాప్రస్థానంలో ఉంచిన ఆయన పార్థివ దేహానికి మెగాస్టార్ చిరంజీవి నివాళులు అర్పించాడు. ఈ సందర్భంగా నారాయణరావుతో తనకున్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ చిరంజీవి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.



> "1977 నుంచి నారాయణ్‌రావుతో పరిచయం ఉంది. ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉన్న రోజుల నుంచి ఆయనతో స్నేహం మరింత బలపడింది. ఆయన ఒక గొప్ప నటుడు, మంచి మనసున్న వ్యక్తి."
>
> – మెగాస్టార్ చిరంజీవి




## 'టాక్సిక్' తర్వాత మరో పాన్ ఇండియా సినిమా

### భారీ బడ్జెట్ ప్రాజెక్టుకు దిల్ రాజు గ్రీన్ సిగ్నల్



తెలుగు రాష్ట్రాల్లో పెద్ద సినిమాల డిస్ట్రిబ్యూషన్ విషయంలో దిల్ రాజు ఎప్పుడూ ముందుంటారు. స్టార్ హీరోల సినిమాలతో పాటు ఇతర భాషల్లో భారీ స్థాయిలో తెరకెక్కే సినిమాలను కూడా ఆయన తీసుకుంటుంటారు. ఇటీవల యష్ నటించిన 'టాక్సిక్' తెలుగు హక్కుల విషయంలో పెద్ద మొత్తంతో ముందుకు వెళ్లారు. ఆ సినిమా రిలీజైన కొద్ది రోజులకే ఇప్పుడే మరో భారీ పాన్ ఇండియా సినిమా కోసం ఆయన పేరు వినిపిస్తోంది. ఈసారి మాట్లాడుకున్న మొత్తం కూడా చిన్నది కాదు.

పూర్తి వివరాలు త్వరలో...